సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 30 మే 2024 పేజీలు 8


## తెలంగాణ అవతరణ దినోత్సవ

# ఏర్పాట్లను పరిశీలించిన మేయర్





హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి); తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ ఏర్పాట్లను బుధవారం రోజు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, అంబర్పేట్ కాంగ్రెస్ ఇన్చార్జి డాక్టర్ రోహిణ రెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్, డెప్యూటీ మేయర్ మోతే శ్రీలత , లింగోజిగుడ కార్పొరేటర్ రాజశేఖర్ పరిశీలించారు. పరేడ్ గ్రౌడ్స్ ను సందర్శించి అధికారు లకు పలు సూచనలు చేశారు. సభ ప్రాంగణంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచనలు చేశారు. స్టేజ్ ఏర్పాట్లు, బారికేడింగ్, విద్యుత్, మంచినీటి సరఫరా, మైక్ సిస్టం, ఎల్ఈడి స్క్రీన్ ల ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా పార్కింగ్ ఏర్పాట్లు, విఐపిల రాకపోకలకు అంతరాయం కలుగకుండా చేపట్టబోయే చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## ప్రజా సమస్యల

# పరిష్కారమే నా ధ్యేయం

### దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్:ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హైకోర్టు కాలనీ మరియు బి.డి.ఎల్.కాలనీలలో బుధవారం పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ పక్క కాలనీ నుండి వచ్చే వరదనీరు వల్ల మా యొక్క కాలనీల నందు ఇండ్లు,కమ్యూనిటి కేంద్రాలు,దేవాలయం నీట మునగడం జరుగుతుంది అని తెలిపారు.కావున నూతన ట్రంక్ లైన్ నిర్మాణం చేపట్టాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మీ యొక్క కాలనీ సమస్యల మీద నాకు పూర్తి అవగాహన ఉందని తెలిపారు.గతంలోనే ట్రంక్ లైన్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.అయితే అట్టి ట్రంక్ లైన్ నిర్మాణంలో భాగంగా పక్కన ఉన్న ఒక ప్రైవేట్ యాజమాన్యం స్థలం అడగడం జరిగింది.వారు నిరాకరించడం జరిగింది.దానితో కొంత మేర పనులు ఆలస్యం జరిగింది అని తెలిపారు.అప్పుడే అక్కడికి విధి నిర్వహణలో భాగంగా అధికారులు అక్కడికి రావడం జరిగింది.నూతన ట్రంక్ లైన్ పనుల్లో భాగంగా ఎత్తుపల్లాలు చూసుకొని పనులు చేయాలని అధికారులకు సుధీర్ రెడ్డి సూచించారు.ఇట్టి పనుల్లో బాగంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరడం జరిగింది.నియోజకవర్గ పరిధిలోని వరదనీటి సమస్యలు తప్పకుండా పరిష్కారం చేయడం జరుగుతుందని,అట్టి పనుల్లో కొంత జాప్యం జరుగుతోందని వాటికి కాలనీవాసులు తమ సహాయ,సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో జీ.హెచ్.ఎం.సీ.ఈ.ఈ.రమేష్ బాబు,ఏ.ఈ.చంద్రశేఖర్ రెడ్డి,నాయకులు దీపావళి శ్రవణ్,దీపావళి శ్రీకాంత్,కాలనీవాసులు సుధీర్ రెడ్డి,శ్రీనివాస్,మోహన్ రెడ్డి,మురళి,శంకర్ రెడ్డి,చంద్రశేఖర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# శాంతియుతంగా బక్రీద్ నిర్వహించండి

### ముస్లిం మత పెద్దలతో పోలీసు ఉన్నతాధికార్ల ప్రత్యేక సమావేశం




చార్మినార్, మేజర్ న్యూస్: త్వరలో రానున్న బక్రీద్ పండుగ నిర్వహణపై ముస్లిం మత పెద్దలతో ఛత్రీనాకా ఏసీపీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శాలిబండాలోని అక్బర్ ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాలిబండా పీఎస్ ఇన్ స్పెక్టర్ రవి కుమార్ ఆయన సబ్బంది హాజరయ్యారు. శాంతియుత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని ముస్లిం మత పెద్దలకు పోలీసు ఉన్నతాధికార్లు సూచించారు. బక్రీద్ సందర్భంగా నిర్వహించే ఖుర్భనీ కార్యక్రమాలు పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహించాలన్నారు. ఖుర్భనీ సందర్భంగా వచ్చే వ్యర్థాలను రోడ్డుపై అస్తవ్యస్తంగా వేయకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మీరు ప్రత్యేక చోరవ తీసుకోండని ముస్లిం మత పెద్దలకు ఏసీపీ చంద్రశేఖర్, ఇన్ స్పెక్టర్ రవి కుమార్ ఈ సందర్భంగా సూచించారు.

## రోడ్ ప్రమాదంలో జవహర్‌నగర్

# బిల్ కలెక్టర్‌కు తీవ్రగాయాలు

- బ్యాంకుకు వెళ్లివస్తుండగా ప్రమాదం
- నిర్లక్ష్యంగా వాహనం నడిపి ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్
- కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసిన కమిషనర్
- రవికి అన్ని విధాల అండగా ఉంటామన్న కమిషనర్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః మల్కారం కూడలి వద్ద బుధవారం జరిగిన రోడ్ ప్రమాదంలో జవహర్‌నగర్ కార్పొంషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఓబిల్ కలెక్టర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే...కాప్ర మండలం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యలయంలో బిల్ కలెక్టర్‌గా జంగిలి రవి విధులు నిర్వహిస్తున్నారు. కార్పోరేషన్‌కు చెందిన డబ్బులను అంతాయిపల్లిలోని ఎస్‌బిఐ బ్యాంకులో జమ చేయడానికి తోటి సహోద్యోగి చిన్నాతో కలిసి బుధవారం ఉదయం వెళ్లారు.

మిగతా 3లో

## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో సమూల మార్పును తీసుకువచ్చేందుకుగాను అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన డ్రింకింగ్ వాటర్,మైనర రిపేర్లు,టాయిలెట్స్, విద్యుదీకరణ, బాలికలకోసం కొత్తగా టాయిలెట్ల ఏర్పాటు పనుల పురోగతి,బడిబాట, టెస్ట్‌బుక్స్,నోట్ బుక్స్,యూనిఫారమ్ తదితర అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సమూలమైన మార్పులు తెచ్చేందుకు చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను లక్ష్యంగా నిర్దేశించుకుని జూన్,10లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనలో భాగంగా 384 చేపట్టిన త్రాగునీరు, టాయిలెట్స్,మైనర్ రిపేర్లు, బాలికలకోసం టాయిలెట్స్,విద్యుదీకరణ పనులు ఇప్పటివరకు ఏన్ని పూర్తి అయ్యావని,ఇంకా ఏన్ని చేపట్టవల్సి ఉన్నవి,వాటిని ఏప్పటిలోగా పూర్తి చేస్తారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. జూన్,4వ తేదిన ఏన్నికల ఫలితాలు,ఇతరత్రా పనులన్నికలిపి,జూన్,7వ తేదివరకు, ఆతర్వాత జూన్,10వ తేదివరకు ఈ పనులన్ని పూర్తి చేయాలని,జూన్,3వ తేదినుంచి పెద్ద ఏత్తున కార్యక్రమాలు చేపట్టాలని, మురికివాడల్లోనున్న పిల్లలు బడిబాట పట్టేలా ప్రధానోపాధ్యాయులు చూడాలని,ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు పెద్ద ఏత్తున చేరేటట్లు చూడాలన్నారు. ఆరు సంవత్సరాలనుంచి పిల్లలను అంగన్‌వాడి కేంద్రాల్లో చేరేటట్లు చూడాలని, డ్రాప్ ఆవుట్ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సి.డి.పి.ఓ.లను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలల ప్రారంభం రోజున బెలూన్స్ పెట్టి పాఠశాలలను అందంగా తీర్చిదిద్దాలని, టెక్ట్‌బుక్స్,నోట్ బుక్స్,యూనిఫారంలను పంపిణీ చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టరు పాటిల్ హేమంత్ కేశవ్,కదిరవన్ పొలాని, డి.ఈ.ఓ. ఆర్. రోహిణి, టి.జి.డబ్ల్యు.ఐ.డి. ఏగ్జిక్యూటీవ్ ఇంజనీర్ షఫిమియా, టిజిఎంఎస్.ఐడిసి,ఈ.ఈ. చలపతిరావు,నాయుడు,ప్రత్యేక అధికారులు, డిప్యూటీ ఐ.ఓ.స్,డిప్యూటీ ఈ.ఓ.లు,ఏ.ఈ.లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు శ్రీశైలం గౌడ్‌కు ఆహ్వానం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్ 128 డివిజన్, భగత్ సింగ్ నగర్, హెచ్ఎంటి లోని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు బుధవారం మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో జూన్ 2 వ తేదీన జరిగే ఆలయ ప్రథమ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేయాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సాంబయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మచ్చ దేవేందర్‌పై మనువాదులు, పాపిస్టుల మానసిక దాడిని ఖండించిన ప్రజా సంఘాలు

ఆల్వాల్, మేజర్ న్యూస్ : విముక్త చిరుతల కచ్చి పార్టీ తెలంగాణా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పాటల రచయిత, వాగ్గేయకారుడు, మచ్చ దేవేందర్ ను పాటలు పాడవద్దని, రచనలు చేయవద్దని, అంటూ భూతులు తిడుతూ పాపిస్తులు, మనువాదులు ఆయన పై చేస్తున్న మానసిక దాడులను ఖండిస్తున్నామని అనగారిన ప్రజల హక్కుల పోరాటం కమిటీ మరియు తెలంగాణ అంబేద్కర్ ఎవజన సంఘం, జాజ్జనక కలామండలి, గద్దర్ అభిమాన సంఘాల ప్రతినిధులు తెలిపారు. బుధవారం వారువిడుదల చేసిన ప్రకటనలో మచ్చ దేవేందర్ పై తలతిక్క ప్రకటనలు మానుకోవాలని హితావు పలికారు. ఈ మనువాదులు ఆయనను ని అంతు చూస్తామని,దాడి చేస్తామని బెదిరిస్తూ మానసిక వేదనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ విధమైన దాడిని వెంటనే మానుకోవాలని, మచ్చ దేవేందర్ పై ఈగ వాలిన దళిత ఎస్ సి, ఎస్.టి, బి. సి., ఓబిసి, మైనారిటీ, విద్యార్థి సంఘాలు చూస్తూ ఊరుకోవని, మనువాదులను దేశవ్యాప్తంగా , చేసే దాడులను, అంబెద్కర్ వాదులు ప్రజా స్వామిక వాదులు, ప్రగతి శీల వాదులు ఖండించాలని కోరారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడులకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీని ఆహ్వానించడం శుభ పరిణామం-కె. వెంకటేష్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్,2వ తేదిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనివిని ఏరుగనిరీతిలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనేందుకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీని ఆహ్వానించడంతో ఎంతో శుభ పరిణామని కాంగ్రెస్ పార్టీ చార్మినార్ నియోజకవర్గం ఇన్‌ఛార్జీ కె. వేంకటేష్ అన్నారు. ఆనేద దశాబ్దాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు రాష్ట్ర సాధనకోసం ప్రత్యేకంగా ఉధ్యమాలు చేపట్టి,తమ ప్రాణాలను త్యాగం చేయడంతో,వారి త్యాగాలను గుర్తించిన నాటి యు.పి.ఏ. చైర్మన్ సోనియాగాంధీ కృషి,పట్టుదలవల్ల పార్లమెంట్‌లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బిల్లును ప్రవేశపెట్టి బిల్లును ఆమోదించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. దేశంకోసం తన భర్త రాజీవ్‌గాంధీ మరణించిన తర్వాత ఎంతో గుండె ధైర్యంతో దేశ ప్రజలకోసం నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని, తన కుమారుడు రాహుల్ గాంధీని, కుమార్తె ప్రియాంక గాంధీని దేశ ప్రజలకు సేవలు అందించేందుకు ప్రజల తరఫున న్యాయంకోసం పోరాడేందుకు ముందుండి నడిస్తున్నారని ఆయన చెప్పారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్-3ద్వారా కల్పించిన వెసులుబాటుతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారకురాలైన సోనియాగాంధీని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఏల్లప్పుడు రుణపడి ఉంటారని, ఆయన తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు సోనియాగాంధీని ఆహ్వానించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీకివెళ్ళి ఆమెనుకల్సి ఒప్పించడం ఎంతో సంతోషకరమని,స్వార్థ రాజకీయాలకోసం సోనియాగాంధీని విమర్శించడం బి.జె.పి.,బి.ఆర్.ఎస్.నేతలకు తగదని ఆయన హెచ్చరించారు.

## ఇళ్ళ తాళాలను పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు ఘరానా నిందితులను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్,సైబరాబాద్,రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఇళ్ళ తాళాలను పగులగొట్టి చోరీలకు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు ఘరానా నిందితులను నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం అరెస్టు చేసి,వారివద్దనుంచి సుమారు ఆరు కోట్లకుపైగా వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి నగర టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. ఎస్. రాశ్మి పెరుమల్ నిందితులకు సంబంధించిన పూర్తి వివరాల వెల్లడించారు. నాగర్‌కర్నూల్ జిల్లా తూంకుంట గ్రామానికి చెందిన రత్లవత్ శంకర్ నాయక్ (31),మహబూబ్‌నగర్ జిల్లా దేవర్‌కద్ర ప్రాంతానికి చెందిన బంద్రావల్లి రాకేష్ (21)లు స్నేహితులు. వీరిద్దరు తాగుడుకు,గంజాయి సేవనంకు,దుర వ్యసనాలకు అలవాటుపడి, సునాయాసంగా డబ్బులు సంపాదించేందుకు తాళాలు ఉన్న ఇళ్ళను గుర్తించి,రాత్రిపూట ఇంటి తాళాలను విరగ్గొట్టి చోరీలకు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్నారు. వీరిద్దరికి గతంలో నేర చరిత్ర ఉంది,నేరాలకు అలవాటుపడ్డ వీరిద్దరిమీద హైదరాబాద్,సైబరాబాద్,రాచకొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు కేసులు నమోదు అయి తప్పించుకుని తిరుగుతున్నట్లు డి.సి.పి. తెలిపారు. విశ్వాసనీయమైన సమాచారం మేరకు తమ పోలీసులు నిఘా ఉంచి,చాకచక్యంగా వీరిద్దరిని పట్టుకుని,సుమారు 6కోట్ల 70వేల విలువైన బంగారు,వెండి అభరణాలు,ఓ యమహా ద్విచక్రవాహనం,మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని డి.సి.పి. తెలిపారు. ఈదాడి కేసులో ఇన్‌స్పెక్టర్ ఎన్. రామకృష్ణ, ఎస్.ఐ.లు డి. శ్రీకాంత్‌గౌడ్ సెంట్రల్ జోన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గో కాస్మో - ఆర్కిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్లో అంతరిక్ష పరిశోధనా ప్రద్రర్శన

నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లిలో గల ఆర్కిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్ లో అంతరిక్ష పరిశోధనపై ప్రదర్శన నిర్వహిస్తున్నామని స్కూల్ యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా స్కూలు యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం మే 31- జూన్ 2 వరకు సాయంత్రం 4 నుండి రాత్ర 10 వరకు స్పేస్షిప్లను నిర్మించడం నుండి నక్షత్రాలను చూడటం వరకు, ఈ ఈవెంట్ ఇతర వాటికి భిన్నంగా ఖగోళ అనుభవాన్ని అందిస్తుందని అన్నారు. విశ్వాన్ని అన్వేషించడానికి, సరదా కార్యకలాపాల మధ్య అంతరిక్ష అన్వేషణపై మీ అభిరుచిని పునరుజ్జీవింపజేయడానికి, అన్ని వయసుల వారికి ప్రవేశం ఉందని తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం https://t.ly/VXcYg ఉచిత ప్రవేశం కలదని తెలిపారు.

# పురస్కారం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ ; ఎ న్ టీ ఆర్ జయంతి సందర్భంగా వనపర్తి కి చెందిన గన్నోజు శ్రీదేవి శాస్త్రీయ కర్ణాటక సంగీతాన్ని బోధిస్తూ దేశ విదేశాల్లో వందలాది విద్యార్థుల ను కలిగి, కర్ణాటక సంగీత శాస్త్రాన్ని నేటి తరానికి శిక్షణ ఇస్తూ, శాశ్వతంగా వేంకటేశ్వర స్వామి దీక్ష లో ఉంటూ వికాస తరంగిణీ వంటి పలు, ఆద్యాత్మిక సాంస్కృాఎతిక సంఘాల కు కర్ణాటక సంగీత శాస్త్రం లో శిక్షణ ఇస్తూ సంగీత శాస్త్ర వ్యాప్తి కి కృాఎషి కి గానూ గౌరవాన్ని ప్రకటిస్తూ ఎ న్ టీ ఆర్ జయంతి సందర్భంగా నందమూరి తారక రామారావు తనయుడు ప్రముఖ సినిమాటోగ్రాఫర్ నందమూరి మోహనకృాఎష్ణ , నందమూరి రూప, కళారత్న కృాష్ణ జనార్ధన్ చేతులమీదుగా స్మారక జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు.

## ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం : కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జూన్ 2వ తేదిన ఘనంగా నిర్వహించనున్నట్లు కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి తెలిపారు. బుదవారం కార్పోరేషన్ కార్యలయంలో సమావేశం ఏర్పాటు చేసి ఏర్పాట్లపై పలు సూచనలు వివిధ విభాగాల అధికారులకు చేశారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవోపేతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో డీఈ మాదవచారి, ఆర్వో ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు, టిపిఎస్, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణానికి ముప్పు తెస్తున్న దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీనీ మూసివేయాలి

## ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షులు డా.సిహెచ్ భద్ర



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : హుజూర్నగర్ నియోజకవర్గంలో పాలకీడు మండలం మహంకాళి గూడెం గ్రామ శివారులోని ఫారెస్టులో, ఏమాత్రం నిబంధనలు పాటించకుండగా నడుపుతున్న దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీని వెంటనే మూసివేయాలని ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం హైదర్ గూడ ,ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ,కాలుష్య నియంత్రణ మండలి, జాతీయ హరిత ట్రిబ్యునల్ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ గత పాలకుల అండదండలతో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటైందని అన్నారు. అధికారులు పూర్తిగా అవినీతిపరులకు వత్తాసు పలుకుతూ పర్యావరణ పరిరక్షణ కోసం పోరాడుతున్న పసుపులేటి సురేష్ ని చంపడానికి అనేక రకాల కుట్రలు పన్నారని ఆరోపించారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పర్యావరణ పరిరక్షణ కోసం ముందు వరుసలో ఉంటానని , ప్రకృతి సైతం తమ పరిపాలనకు సహకరిస్తుందని అనేక సందర్భాలలో ప్రకటించారని గుర్తు చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసి ఇప్పటివరకు డెక్కన్ సిమెంట్ సంస్థ చేసిన దోపిడీ, అక్రమాలు అన్యాయాల మీద సమగ్ర విచారణ జరిపించాలన్నారు. ఫ్యాక్టరీని వెంటనే మూసివేసి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల భవిష్యత్తుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. సంస్థ పరిధిలోని జీవవైవిధ్యం మరొక 100 సంవత్సరాలకు అయినా కూడా బాగుపడని విధంగా పూర్తిగా సర్వనాశనం చేశారన్నారు. వేలాది కోట్ల రూపాయలు సంపాదిస్తూ పర్యావరణ ఉద్యమకారులను చంపేయాలని చూస్తున్నారన్నారు. సహకరించిన అధికారులను అరెస్టు చేసి, వారి ఆస్తులను జప్తు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పర్యావరణ ఉద్యమకారుడు పసుపులేటి సురేష్ బాబు, ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి, ట్రెజరర్ కేంద్ర ప్రభుత్వ ఆహార పంపిణి సలహా మండలి సభ్యులు రిజ్వాన్ అహ్మద్, ఉపాధ్యక్షులు ప్రశాంత్, సహాయ కార్యదర్శి రాజేష్ గౌడ్ పాల్గొన్నారు.

# యూకే పార్లమెంట్ ‘ సేవా రత్న అవార్డు’కు ఎంపికైన డా.జి.అనూహ్య రెడ్డి

## - జూన్ 22న లండన్‌లో అందుకోనున్న అరుదైన పురస్కారం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్: యూకే పార్లమెంట్ వారు అందజేసే అరుదైన పురస్కారం ‘సేవా రత్న అవార్డు–2024’కు కోవిద సహృదయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కళా బంధు, ప్రముఖ సంఘ సేవకురాలు డాక్టర్ జి.అనూహ్య రెడ్డి ఎంపికయ్యారు. ఫౌండేషన్ ద్వారా పేదలకు నిజాయితీగా అందించిన సేవలను గుర్తించి హైదరాబాద్ నగరానికి చెందిన కళాబంధు అనూహ్య రెడ్డిని ఈ అరుదైన పురస్కారానికి ఎంపిక చేశారు. జూన్ 22వ తేదీన లండన్ పార్లమెంట్ వేదికగా హౌస్ ఆఫ్ లార్డ్స్ లో ఈ అరుదైన పురస్కారాన్ని ఆమె అందుకోనున్నారు. 2014 నుంచి కోవిద సహృదయ ఫౌండేషన్ ద్వారా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నిస్వార్థంగా ఆమె పేదలకు అందించిన సేవలను సోషల్ మీడియా ద్వారా, వివిధ ఎన్జీవోల ద్వారా, టెలిఫోనిక్ సర్వేల ఆధారంగా గుర్తించిన లండన్ పార్లమెంట్ వారు అనూహ్య రెడ్డిని ఈ అత్యున్నత పురస్కారంతో సత్కరించనున్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది వేడుకలు విజయవంతం చేద్దాం

## -హస్తినాపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు అందోజు సత్యంచారి

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి దశాబ్దికాలం గడుస్తున్న సందర్భంలో బీ.ఆర్.ఎస్.పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించాలని బి.ఆర్.ఎస్.పార్టీ అధినేత తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నిర్ణయించారు.దానిలో భాగంగా జూన్1(శనివారం) బి.ఆర్.ఎస్.పార్టీ అధ్వర్యంలో గన్ పార్క్ అమరవీరుల స్థూపం నుండి ట్యాంక్ బండ్ వద్ద గల అమర జ్యోతి వరకు సాయంత్రం 5.00 గంటలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించనున్నారు.ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ,పలువురు మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు ఇతర నాయకులు పాల్గొంటారు.కావున ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని మాజీ కార్పొరేటర్లు, ఉద్యమకారులు, సీని యర్ నాయకులు,పలు డివిజన్ల తాజా మరియు మాజీ అధ్యక్షులు,అధ్యక్షరాళు ,,పలు విభా గాల కమిటీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు, పలు విభాగాల తాజా మరియు మాజీ కమిటీ ధర్మకర్తలు, మహిళలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని హస్తినాపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు అందోజు సత్యం చారి పిలుపునిచ్చారు. ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని భారస పార్టీ నాయకులు శనివారం సాయంత్రం 04.00 గంటల వరకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి క్యాంపు కార్యాలయం వరకు రావలసిందిగా మనవి.అనంతరం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చే కలసి బయలుదేరడం జరుగుతుందనీ అందోజు తెలిపారు.



### ఎక్సైజ్ అధికారుల దాడులు– ముగ్గురిపై కేసుల నమోదు, ఇద్దరు అరెస్టు

ఆమనగల్లు/ కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 29): ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కడ్తాల్, ఆమనగల్లు మండలాల్లో బుధవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి అక్రమంగా నాటు సారా విక్రయిస్తున్న ముగ్గురిపై కేసులు నమోదు చేసి ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహన్ తెలిపారు.ఈ సందర్భంగా కడ్తాల్ మండలం నేరళ్ళకోల్‌తాండకు చెందిన మోతి, ఆమనగల్లు మండలం రాంనుంతలకు చెందిన శాంతిల నుండి నాటుసారాను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా మైసిగండి శివారులో 100 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయడం జరిగిందని సి.ఐ వివరించారు. అదే విధంగా మాడ్గుల, తలకొండపల్లి మండలాల్లో వివిధ సారా కేసుల్లో పట్టుబడిన నలుగురిని ఆయా మండలాల తహసీల్దార్‌ల ముందు బైండోవర్ చేసినట్లు సి.ఐ తెలిపారు.

# ఆమనగల్లులో గుట్కా విక్రేత అరెస్ట్

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ ( మే 29): ఆమనగల్లు పట్టణంలో తెలంగాణ ప్రభుత్వం నిషేదించిన గుట్కా, పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న కిరాణషాపు యజమాని సతీష్‌ను అరెస్ట్ చేసి 1400 రూపాయల విలువచేసే గుట్కా, పొగాకు ఉత్పత్తులను సీజ్ చేసినట్లు సి.ఐ ప్రమోద్‌కుమార్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం పోలీసులు సతీష్ కిరాణాషాపులో సోదాలు నిర్వహించగా ప్రభుత్వ నిషేధిత గుట్కా, పొగాకు త్పత్తులు లభించడంతో సీజ్ చేసి సతీష్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు.

# రోడ్ ప్రమాదంలో జవహర్‌నగర్ బిల్ కలెక్టర్‌కు తీవ్రగాయాలు



**మొదటి పేజి తరువాయి :** బ్యాంకు నుంచి తిరిగి బాలాజీనగర్‌కు స్కూటీ ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. మల్కారం కూడలి దాటుతున్న సమయంలో అతి వేగంగా వచ్చిన ఓవర్ లోడ్‌తో వెళ్తున్న టిఎస్ 08 యుఈ 7048 నంబర్ గల టిప్పర్ ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొనడంతో ప్రమదం చోటుచేసుకుంది. టైర్ కింద పడడంతో రవి కుడి చెయ్యి నుజ్జునుజ్జు అయింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జంగిలి రవిని చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో స్థానిక అసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స నిమిత్తం యశోద అసుపత్రికి తరలించారు. **పోలీసులకు ఫిర్యాదు చేసిన కమిషనర్..** టిఎస్ 08 యుఈ 7048 నంబర్ గల టిప్పర్ ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొనడంతో మున్సిపల్ కార్పోరేషన్ బిల్ కలెక్టర్ జంగిలి రవికి తీవ్రగాయాలయ్యాయి. ఈప్రమాదంలో అతను చెయ్యి కొల్పోవలసి వచ్చిందని నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌తో పాటు ఆవాహనంపై చర్యలు తీసుకోవాలని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి జవహర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు కమిషనర్ తెలిపారు. రోడ్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రవికి అన్ని విధాల ఆదుకుంటామని, అసుపత్రిలో అయ్యే ఖర్చులన్ని తామె భరిస్తామని ఆయన తెలిపారు. ప్రమాదంలో తీవ్రగాయాలవడం చాలా భాధకరమన్నారు.

### జూన్ 1 నుండి నిర్వహించే బడిబాటను విజయవంతం చేయాలి : డీఈవో

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (మే 29 ): అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు అన్నారు.

IN THE COURT OF THE HON’BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT : HAYATHNAGAR
O.S.NO. 312 OF 2024
Between
Tetala Ramesh & others ...plaintiffs
AND
The Tahsildar, Abdullapurmet Mandal, Ranga Reddy District & another
...defendents
To
All Concerned Defendant No.2
That the above named Plaintiffs filed the above suit for declaration to declare them as legal heirs of deceased Terala Srinivas s/o Late Bhaskar Rao who died intestate on 09-04-2004 in Gandhi Hospital, Secunderabad due to ill-health against you and another before the Hon’ble Principal Junior Civil Judge, Ranga Reddy District at Hayathnagar and the above suit is posted on 06-06-2024 for objections. If any person/s he/she/they are having any objections he/she/they may appear before the Hon’ble Junior Civil Judge, Ranga Reddy District at Hayathnagar on 06-06-2024 at 10:30 A.M. either in person through an Advocate, failing which the matter will be decided as Exparte in your absence.
SCHEDULE ‘A’ PROPERTY
All that piece and Parcel of Plot No.58, admeasuring 210 sq. yards or 175.56 sq. meters, in Sy.Nos.178 and 179, situated at Majeedpur village and Grampanchayath, Abdullapurmet (Previously Hayathnagar) Mandal, Ranga Reddy Dzstnct, Telangana State and bounded by: NORTH: Plot No.59, SOUTH : Plot No.57. EAST: Plot No.53, WEST: 33' wide Road
SCHEDULE 'B' PROPERTY
All that piece and Parcel of Plot No.262, admeasuring 200 sq. yards or 167.23 sq. meters, in Sy.Nos.373/AA, 374/AA and 375/AA, situated at Little Hollywood, Koheda village and Grampanchayath, Abdullapurmet (Previously Hayathnagar) Mandal, Ranga Reddy District, Telangana State and bounded by: NORTH: Plot No.261, SOUTH: Plot No.263, EAST: Plot No.265, WEST: 40' wide Road
(BY ORDER OF THE COURT)
(M. SHANKARAIAH) (UDAY KUMAR)
Advocates, Hayathnagar Ranga Reddy District
Counsel for the Plaintiffs
Ph.No.8978757339

# 18 నెలల శిశువుకి న్యూరోమానిటరింగ్

## తలకి వెన్నెముకకి మధ్యలో మెడ మీద ఉన్న కణితిని తొలగించి శిశువు నడిచేటట్లు చేసిన మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు

హైదరాబాద్ ,మేజర్ న్యూస్: వెన్నెముక నుండి తలకు మధ్యలో సుమారు ఐదు నుండి ఆరు సెంటీమీటర్ల దూరంలో ఉన్న సి1–సి2 నుండి టి2–టి3 వరకు విస్తరించి ఉన్న కణితి కారణంగా 18 నెలల శిశువు గత ఎనిమిది నెలలుగా ఏడవడం, తల తిప్పకపోవడం, తీవ్రమైన కాలు నొప్పి, నడవలేని స్థితి, శ్వాసతీసుకోలేకపోవడం వంటి సమస్యలతో బాధపడుతూ ఉన్నది. మొదట తల్లితండ్రులు మీద పట్టేసిందేమో అని భావించడం తర్వాత రోజులు గడిచే కొద్దిగా శిశువు తీవ్రంగా ఏడవడం,తినకపోవడంతో చాలా హాస్పిటల్స్ సంప్రదించారు. క్లిష్టమైన మెడ భాగంలో కణితి ఉన్నది అని గుర్తించడం జరిగింది. తల్లి తండ్రులు ఇతర హాస్పిటల్స్ డాక్టర్స్ ని సంప్రదించిన,అతి చిన్న వయస్సు ( 22 నెలల) కారణంగా చాలా మంది శస్త్రచికిత్స నిర్వహించడానికి ముందుకు రాలేదు. అప్పుడు వారు మెడికవర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ న్యూరోస్పైన్ సర్జన్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ని సంప్రదించారు. డాక్టర్ శిశువుకి తగిన ఏంఆర్ఐ స్కాన్ నిర్వహించారు. నడవలేని స్థితికి కారణం సి1–సి 2 నుండి టి2–టి 3 వరకు విస్తరించి ఉన్న కణితి అని నిర్ధారించడం జరిగింది. ఇది క్లిష్టమైన ప్రదేశంలో ఉండటంతో పాటు ఖచ్చితత్వంతో కూడుకున్నది.డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి శిశువు కణితి ప్రదేశం పరిస్థితి వివరించడం, వారు శస్త్రచికిత్సకి అంగీకరించడం జరిగింది. ఈ యొక్క సర్జరీ న్యూరోమానిటరింగ్ పద్ధతులను ఉపయోగించి కణితిని పూర్తిగా తొలగించేలా శస్త్ర చికిత్సను నిశితంగా ప్లాన్ చేసి చేయడం జరిగింది. శస్త్రచికిత్స జరిగిన రెండవ రోజు నుంచే శిశువు పరిస్థితి మెరుగుపడటం వారంలోనే 60–70% మెరుగైంది. ఇప్పుడు శిశువు అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉన్నది నడవగలుగుతుంది. అనంతరం డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. న్యూరోమోనిటరింగ్, ఇంట్రాఆపరేటివ్ న్యూరోఫిజియోలాజికల్ మానిటరింగ్, న్యూరల్ మానిటరింగ్ అని కూడా పిలుస్తారు, ఇది శస్త్రచికిత్స సమయంలో మెదడు, మెదడు వ్యవస్థ, వెన్నుపాము లేదా నరాలను పర్యవేక్షించడానికి ఉపయోగించే అతి తక్కువ హానికర ప్రక్రియ. న్యూరోమానిటరింగ్ యొక్క లక్ష్యం శస్త్రచికిత్స సమయంలో నాడీ వ్యవస్థకు కలిగే నష్టాన్ని ముందుగా గుర్తించడం,సర్జన్ కి అనస్థీషియాలజిస్ట్ కి హెచ్చరించడం, తద్వారా వారు జాగ్రత్తపడటం జరుగుతుంది. చిన్న పిల్లలపై అటువంటి సున్నితమైన ప్రక్రియను నిర్వహించడం ఎంతో అనుభవం ఖచ్చితత్వంతో కూడుకున్నది దీర్ఘకాలిక సమస్యలను నివారించడంలో చాలా ముఖ్యమైనదని అన్నారు.అనంతరం శిశువు తల్లి తండ్రులు మాట్లాడుతూ అత్యాధునిక పరికరాలు, సదుపాయాలు అనుభజ్ఞులైన డాక్టర్స్ కలిగిన మెడికవర్ హాస్పిటల్స్ వల్లనే మేము ఈ రోజు సంతోషంగా ఉన్నామని అన్నారు. డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు.



# కోరిన కోర్కెలను తీర్చే దైవం మరకత శ్రీ లక్ష్మి గణపతి





ఆల్వాల్, మేజర్ న్యూస్ : భక్తుల కోర్కెలను తీర్చే దైవం శ్రీ మరకత శ్రీ లక్ష్మి గణపతి అని కానాజీ గుడాలో వెలసిన శ్రీ లక్ష్మీగణపతి దేవాలయం వ్యవస్థాపకులు డా.మోత్కూర్ సత్యనారాయణ శాస్త్రి తెలిపారు. శుభ బుధవారం ప్రత్యేక హోమాలు, అభిషేకాలూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భూ సేకరణ కొనసాగుతున్నదని, దానికి భక్తుల సహకారం ఎంతైనా అవసరమని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రపంచం లోనే అరుదైనా, అత్యంత విశిష్టమైన మహా మాన్వితమైన, మరకత లోహం తో మలచిన మరకత శ్రీ లక్ష్మి గణపతి భక్తుల కొంగుబంగారమై , భక్తుల సర్వభిస్థాలను నెరవేరుస్తూ ఉన్న స్వామి వారి దర్శనం తో సకల శ్రేయస్సు, ఆరోగ్యము, కీర్తి ప్రతిష్ట లు వ్యాపారభివృఎద్ధి, ఐశ్వర్యాభి వృఎద్ధి,మనః శాంతి లభిస్తుందని కొనియాడారు. అన్నం పర్రబహ్మ రూపమని స్వామి పేరున ప్రతిరోజూ దేవాలయంలో, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ దగ్గర, జూబ్లీహిల్స్ లోని బసవ తారక క్యాన్సర్ హాస్పిటల్ వద్ద అన్నార్థులకు అన్న ప్రసాద వితరణ జరుగుతుందని వివరించారు. అన్నదానం చెయ్యాలానే భక్తులు తమ విరాళాలను అన్న ప్రసాద ట్రస్ట్ ను సంప్రదించాలని భక్తులను కోరారు.

## భారతీయ డయాస్పోరా చారిత్రక పత్రాల కోసం మొదటి డిజిటలైజేషన్ ప్రాజెక్ట్ మస్కట్‌లో ముగిసింది



హైదరాబాద్, మేజర్ న్యూస్: మస్కట్లోని భారత రాయబార కార్యాలయం, నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియా () సహకారంతో ఒమన్లోని భారతీయ ప్రవాసుల గొప్ప వారసత్వాన్ని కాపాడేందుకు ఒక అద్భుతమైన ప్రాజెక్టును ప్రారంభించింది. 'ది ఒమన్ కలెక్షన్ – ఆర్కైవల్ హెరిటేజ్ ఆఫ్ ది ఇండియన్ కమ్యూనిటీ ఇన్ ఒమన్' పేరుతో ఈ డిజిటలైజేషన్ మరియు మౌఖిక చరిత్ర కార్యక్రమం మే 19–27, 2024 వరకు జరిగింది. ప్రధానంగా గుజరాత్కు చెందిన ముప్పై–రెండు ప్రముఖ భారతీయ కుటుంబాలు తమ 250 ఏళ్ల నాటి ప్రదర్శనలో పాల్గొన్నాయి. ఒమన్లో ఉనికి. ఈ ప్రాజెక్ట్ ప్రవాసుల పత్రాలను డిజిటలైజ్ చేయడానికి యొక్క మొట్టమొదటి విదేశీ వెంచర్, ఇది విదేశాలలో కమ్యూనిటీ యొక్క వారసత్వాన్ని సంరక్షించడంలో ఒక చారిత్రాత్మక అడుగు. ఒమన్ సుమారు 700,000 మంది భారతీయులకు నివాసంగా ఉంది, వీరిలో చాలా మంది భారతదేశంతో బలమైన సంబంధాలను కొనసాగిస్తూ ఒమానీ సమాజంలో లోతుగా కలిసిపోయారు. ఈ చొరవ భారతదేశం మరియు ఒమన్ మధ్య దీర్ఘకాల చారిత్రక మరియు సాంస్కృతిక సంబంధాలను నొక్కి చెబుతుంది. ఇంగ్లీషు, అరబిక్, గుజరాతీ మరియు హిందీలో 7,000కు పైగా పత్రాలు పాత భారతీయ వ్యాపారి కుటుంబాల ప్రైవేట్ సేకరణల నుండి డిజిటలైజ్ చేయబడ్డాయి. 1838 నాటిది, ఈ పత్రాలలో వ్యక్తిగత డైరీలు, ఖాతా పుస్తకాలు, టెలిగ్రాములు, వాణిజ్య ఇన్వాయిస్లు, పాస్పోర్టు, లేఖలు మరియు ఛాయాచిత్రాలు ఉన్నాయి. వారు ఒమన్లోని భారతీయ కమ్యూనిటీ యొక్క జీవితాలు మరియు వారి సాంస్కృఎతిక పద్ధతులు, సామాజిక కార్యకలాపాలు మరియు వాణిజ్యాన్ని హైలైట్ చేస్తూ వారి జీవితాలు మరియు సహకారంపై మనోహరమైన అంతర్దృఎష్టిని అందిస్తారు. డిజిటలైజ్ చేయబడిన డాక్యుమెంట్లు యొక్క డిజిటల్ పోర్టల్ అయిన అభిలేఖ్ పాటల్‌లో ఆర్కైవ్ చేయబడతాయి, వాటిని పరిశోధకులు మరియు ప్రజలకు అందుబాటులో ఉంచుతాయి. సేకరణలు డిజిటలైజ్ చేయబడిన కుటుంబాలలో రతాన్సీ పురుషోతం, ఖీమ్జీ రాందాస్ మరియు హరిదాస్ నెన్సే కుటుంబాలు ఉన్నాయి.

ఈ ప్రాజెక్ట్ పాత కమ్యూనిటీ సభ్యుల నుండి మౌఖిక చరిత్రలను రికార్డ్ చేసింది, వ్యక్తిగత కథలు, వలస అనుభవాలు మరియు ఒమన్లోని భారతీయ సంఘం యొక్క పరిణామాన్ని సంగ్రహిస్తుంది. ఈ ప్రయత్నం ఆర్కైవల్ రికార్డులను ఫస్ట్–హ్యాండ్ కథనాలతో మెరుగుపరుస్తుంది. డైరెక్టర్ జనరల్ అరుణ్ సింఘాల్, విదేశీ భారతీయ సమాజ వారసత్వాన్ని పరిరక్షించడంలో ప్రాజెక్ట్ యొక్క చారిత్రక ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ప్రవాస భారతీయులతో సంబంధాలను బలోపేతం చేయాలనే ప్రధాని నరేంద్ర మోదీ దృఎష్టితో ఇది సరిపోతుందని రాయబారి అమిత్ నారంగ్ హైలైట్ చేశారు. ఒమన్లోని భారతీయ సంఘం అధిపతి షేక్ అనిల్ ఖిమ్జీ, భారతదేశం మరియు ఒమన్ల మధ్య శాశ్వతమైన స్నేహ బంధాలను ప్రదర్శించడంలో దాని పాత్రను గుర్తిస్తూ ఈ ప్రయత్నానికి కృఎతజ్ఞతలు తెలిపారు. నేషనల్ రికార్డ్స్ అండ్ ఆర్కైవ్స్ అథారిటీ ఆఫ్ ఒమన్ మద్దతుతో, ఈ ప్రాజెక్ట్ చారిత్రక రికార్డులను భద్రపరచడమే కాకుండా భారతీయ ప్రవాసులతో లోతైన నిశ్చితార్థాన్ని ప్రోత్సహిస్తుంది, ఇది భారతదేశం–ఒమన్ స్నేహానికి మెరుగైన ప్రశంసలను ప్రోత్సహిస్తుంది.

## దివంగత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన టిడిపి మహిళా నాయకురాలు సి.ఆర్. స్వరూపారాణి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః తెలుగు చలన చిత్ర అగ్ర నటుడు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని విజయనగర్‌కాలనీలో టి.డి.పి. గ్రేటర్ మహిళా సీనియర్ నాయకురాలు సి.ఆర్. స్వరూపారాణి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్వరూపారాణి మాట్లాడుతూ నట సార్వభౌమ స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగు చలన చిత్ర రంగంకు,తెలుగు భాషకు దేశ,విదేశాల్లో ఎంతో పేరు, ప్రతిష్టలు తీసుకువచ్చారని ఆమె శ్లాఘించారు. రాజకీయ రంగంలో ఎంతో వెనుకబడిన అట్టడుగు వర్గాలకు రాజకీ యాల్లో తగిన భాగస్వామ్యం కల్పించి,వారి జీవితాల్లో గొప్ప వెలుగులు నింపిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని ఆమె గుర్తు చేశారు. లక్ష్మి పార్వతివంటి రాక్షసి ఎన్టీఆర్ జీవితంలో ప్రవేశించి, ఎన్టీఆర్ కుటుంబాన్ని నడిరోడ్డుకు ఈడ్చి,చివరికి ఎన్టీఆర్ ప్రాణాలను దిగమింగిన రాక్షసిఅని ఆమె తీవ్రంగా విమర్శించారు. తెలుగు జాతి చరిత్రలోనే లక్ష్మి పార్వతివంటి రాక్షసి,భర్త బ్రతికి ఉండగానే, డబ్బు సంపాదించాలనే ఆశతో అనారోగ్యంతో బాధపడుతున్న ఎన్టీఆర్‌ను ఎంతో అప్యాయంగా పలకరించి, ఆయనను వలలో వేసుకుని, ఎన్టీఆర్ కుటుంబంలో చిచ్చుపెట్టి,ఏకంగా ఆస్తులను కొల్లగొట్టేందుకు ఏకంగా ఎన్టీఆర్‌నే వివాహం చేసుకుని,ఆ తర్వాత సంతానంకోసం ఎన్టీఆర్‌పై వత్తిడి తీసుకువచ్చి, ఎన్టీఆర్ మరణానికి కారణంగా నిలిచిందని ఆమె విమర్శించారు. మంగళవారం ఎన్టీఆర్ ఘాట్‌కు వచ్చిన లక్ష్మి పార్వతి మొసలికన్నీరుకార్చి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరిగి వై.ఎస్. జగన్‌యే ముఖ్యమంత్రి అవుతాడంటూ ప్రగల్భాలు పలకడానికి లక్ష్మి పార్వతికి సిగ్గు,లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో ఎన్టీఆర్ విగ్రహాలు ధ్వంసం అవుతుంటే, ఏమాత్రం స్పందించకుండా వై.ఎస్. జగన్‌ను ఏందుకు లక్ష్మి పార్వతి ఏందుకు ప్రశ్నించలేదని ఆమె విమర్శించారు. ఆంధ్ర రాష్ట్రంలో ఎన్టీఆర్ కుటుంబాన్ని రోడ్డుపాలు చేయడానికే ,కట్టుకున్న భర్తను వదిలి వైద్య సేవా ముసుగులో ఎన్టీఆర్‌ను పెళ్ళి చేసుకుని,ఆస్తులను సంపాదించుకుందన్న ఘనతకూడ లక్ష్మి పార్వతివంటి రాక్షసికే దక్కుతుందని ఆమె శాపనార్థాలు పెట్టారు.

## శ్రీషిర్డీసాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న యోగేష్ శర్మ-విజయ్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః అత్తాపూర్‌లోని ఎం.ఎం. గూడలోగల శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో యోగేష్ శర్మ, విజయ్‌కుమార్‌లు ప్రత్యేకంగా సాయినాధునికి ప్రత్యేక పూజలు,అర్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి పండిత్ గణేష్ జోషి వారికి తీర్థ,ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు.

## మార్ఫియస్ బ్రాండీ వరుసగా రెండు సంవత్సరాలలో 1 మిలియన్ కేసులను విక్రయించింది




హైదరాబాద్ మేజర్ న్యూస్ : మార్ఫియస్ బ్రాండీ విజయం గురించి గర్వంగా ప్రకటించింది వరుసగా రెండు సంవత్సరాలు 1 మిలియన్ కేసులను విక్రయించింది. గ్రీకుల కలల దేవుడి పేరుతో మార్ఫియస్ బ్రాండీ దేశంలో నాయకునిగా నిలిచింది మరియు ఈ మైలురాయిని చేరిన మొదటి ప్రీమియం బ్రాండీ. కలలు కనడానికి ధైర్యం స్ఫూర్తి తో, మార్ఫియస్ బ్రాండీ భారతదేశం లో ప్రభావితపరిచే 64శాతం ప్రీమియం బ్రాండీ మార్కెట్ వాటాను సాధించింది, మరింతగా ఈ గణనీయమైన విజయాన్ని దృఎఢతరం చేసింది. వివరాలను ఎంతో శ్రద్ధగా మరియు శ్రేష్టతకు అచంచలమైన నిబద్ధతతో రూపొందించిన, మార్ఫియస్ బ్రాండీ ప్రపంచవ్యాప్తంగా బ్రాండీ ఔత్సాహికుల ఊహను గ్రహించి, స్పిరిట్స్ పరిశ్రమలో కొత్త ప్రమాణాలను నెలకొల్పే విదేశీ, లీనమయ్యే మరియు ఉల్లాసోత్సాహాల ప్రయాణంతో త్రాగే అనుభవాన్ని వునః నిర్వచించింది. మార్ఫియస్ బ్రాండీ విజయపై రూపొందిన, రాడికో ఖైతాన్ లిమిటెడ్, తమ బ్రాండీ పోర్ట్ఫోలియోను సంభ్రపరిచే వేరియెంట్/విస్తరణతో మార్ఫియస్ బ్లూ ప్రీమియం బ్రాండీని మరింత విస్తరించింది. ప్రీమియం విభాగంలో రాడికో వారి మొదటి బ్రాండ్ గా, మార్ఫియస్ బ్రాండీ గణనీయమైన విజయాన్ని సాధించడమే కాకుండా పరిశ్రమలో తనను తాను ఆవిష్కరణకర్తగా కూడా స్థాపించుకుంది. మార్ఫియస్ దక్షిణాది రాష్ట్రాలలో విస్తృఎతంగా విక్రయించబడుతున్నా, దీనిని జాతీయ బ్రాండ్ గా చేయడమే ఎల్లప్పుడూ మా కలగా నిలిచింది. 25 రాష్ట్రాలలో తమ ఉనికితో, భారతదేశంలో నిజమైన జాతీయ బ్రాండ్ గా మారిన మొదటి బ్రాండీగా ఇది మా కలను నిజం చేసింది. ఈ మైలురాయి శ్రేష్టతకు మా అచంచలమైన నిబద్ధతకు మరియు మా వినియోగదారుల శాశ్వతమైన నమ్మకానికి నిరూపణ, అని రాడికో ఖైతాన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, అభిషేక్ ఖైతాన్, అన్నారు. మార్ఫియస్ బ్రాండీ కలలు కనే ధైర్యం స్పిరిట్ కు ప్రతిరూపంగా నిలిచింది, మరియు నిరంతరంగా మా శాయశక్తులా ప్రయత్నిస్తూ మరియు సాటిలేని అనుభవాలు అందించడం ద్వారా ఈ శ్రేష్టత యొక్క వారసత్వాన్ని సమర్థించడానికి మేము అంకితమయ్యాం. అది ప్రత్యేకమైన సందర్భాన్ని సంబరం చేయడం కావచ్చు లేదా ఎక్కువసేవు పని చేసిన తరువాత విశ్రాంతి తీసుకునే సమయం కావచ్చు, మార్ఫియస్ బ్రాండీ మీ అనుభవాన్ని పెంచడానికి పరిపూర్ణమైన మిశ్రమాన్ని అందిస్తోంది మరియు మర్చిపోలేని క్షణాలను సృఎష్టిస్తోంది, అని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా 27 దేశాలకు ఎగుమతి చేయబడి, మార్ఫియస్ ప్రపంచవ్యాప్తంగా తన ముద్రను వేసింది. దీని విలక్షణమైన బాటిల్, తిరగేసిన గోబ్లెట్ గ్లాస్ తో ప్రేరణ చెంది, ప్రీమియం ప్యాకేజింగ్ తో ప్రతి బాటిల్ ను ఒక ఉత్తమమైన బాటిల్ గా మార్చింది. బ్లెండ్ ద్రాక్ష పండ్ల నుండి చాలా కాలానికి చెందిన యు–డీ–వీ తో రూపొందించబడింది, సుసంపన్నమైన, స్టెర్లింగ్ బ్లెండెడ్ బ్రాండీ అనుభవాన్ని అందిస్తోంది.



కాప్రా,మేజర్ న్యూస్.. కాప్రా డివిజన్ సిల్వర్ క్రిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు బుధవారం ఎమ్మేల్యే బండారి లక్ష్మారెడ్డి ని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, సిల్వర్ క్రిస్ట్ అసోసియేషన్ కాలనీ ప్రెసిడెంట్ రజిత, కిరణ్ ,కమిటీ సభ్యులు, తదితరులు పాల్గోన్నారు .

# వక్ఫ్ బోర్డుకు న్యాయపరమైన అధికారాలు కల్పించాలి




## ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ ఆర్గనైజేషన్ డిమాండ్

హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : వక్ఫ్‌లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంతోపాటు న్యాయపరమైన అధికారాలు కల్పించాలని ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ ఆర్గనైజేషన్ చైర్మన్ సయ్యద్ ముఖ్తార్ హుస్సేన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం హైదర్ గూడ ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ ఎండీ అజీజ్ పాషా, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎం.ఎ.సిద్దిఖీతో కలిసి ఆయన మాట్లాడుతూ జంట నగరాలు, జిల్లాల్లోని స్మశాన వాటికలు దాదాపు కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. 20 కి.మీ దూరంలో ఉన్న హైవేల వెంబడి 100 ఎకరాల వక్ఫ్ భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. పట్టణ ప్రాంతాలు, అన్ని జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఇళ్లు లేని పేద ముస్లింలకు 100 చదరపు గజాల వక్ఫ్ భూమి కేటాయించాలని కోరారు. మొత్తం వక్ఫ్ భూమిని భూ కబ్జాదారులు, ఆక్రమణదారులు మాత్రమే వినియోగిస్తున్నారని అన్నారు. మైనారిటీ శాఖలన్నీ నిపుణులైన సిబ్బంది కొరతను ఎదుర్కొంటున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిక్లరేషన్‌ను అమలు చేసి వక్ఫ్ బోర్డుకు న్యాయపరమైన అధికారాలు ఇవ్వాలన్నారు. అలాగే చాలా కాలంగా కబ్జాలో ఉన్న వక్ఫ్ ఆస్తులను భూ కబ్జాదారుల నుంచి స్వాధీనం చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన రూ. 5 లక్షల కోట్ల విలువైన వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షించాలన్నారు. తెలంగాణ వక్ఫ్ బోర్డుకు న్యాయపరమైన అధికారాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. కమిషనరేట్ ఏర్పాటు, పర్మినెంట్ సిఇఒ మైనారిటీల సంక్షేమంలో అవసరమైన ఉత్తర్వులు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్.కె.రబ్బానీ, ఎండి.దస్తగిరి, ఎండి.ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే తొలిసారి పోలియో బాధితుడికి కామినేని ఆస్పత్రిలో గుండెమార్పిడి




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతదేశం లోనే తొలిసారిగా ఒక పోలియో బాధితుడికి ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రి వైద్యులు విజయవంతంగా గుండెమార్పిడి శస్త్రచికిత్స చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన 45 ఏళ్ల భాస్కర్ వృత్తిరీత్యా టైలర్. అతడు తీవ్రమైన గుండెవ్యాధి తో బాధపడుతున్నాడు. గత మూడేళ్లుగా అతడి పాక్షిక పోలియో కారణంగా పరిస్థితి మరింత విషమించింది. దాంతో హైదరాబాద్ లోని ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రికి రాగా..ఇక్కడి గుండెమార్పిడి విభాగాధిపతి, కన్సల్టెంట్ కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ విశాల్ వి. ఖంటే, కన్సల్టెంట్ హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్, కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ రాజేశ్ దేశ్‌ముఖ్ తదితరులతో కూడిన బృందం ఈ అసాధారణ శస్త్రచికిత్సను విజయవంతం చేసింది. ఆస్పత్రిలో ఉన్న అత్యాధునిక వైద్య సదుపాయాల సామర్థ్యాన్ని ఇది నిరూపించింది. భాస్కర్ గుండె సమస్య వల్ల గుండె సరిగా కొట్టుకోకపోవడం, రక్తసరఫరా తగినంతగా లేకపోవడంతో పలురకాల ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. దాంతో అతడికి తప్పనిసరిగా గుండెమార్పిడి చేయాల్సి వచ్చింది. ఇందుకు దాదాపు ఐదు గంటలకు పైగా సమయం పట్టింది. బ్రెయిన్ డెడ్ అయిన ఒక వ్యక్తి గుండెను దానం చేసేందుకు ఆయన కుటుంబసభ్యులు ముందుకు రాగా,భాస్కర్ పాత గుండెను తీయడం, కొత్తదాన్ని అమర్చడం, దానికి రక్తనాళాలు, ఇతర నరాలను అత్యంత కచ్చితత్వంతో అనుసంధానించడం ఇదంతా చాలా సంక్లిష్టమైన ప్రక్రియ. ఈ అసాధారణ శస్త్రచికిత్స గురించి డాక్టర్ విశాల్ వి. ఖంటే మాట్లాడుతూ,"శస్త్రచికిత్స విజయవంతం కావడంతో భాస్కర్ వేగంగా కోలుకుంటున్నాడు. అతడి రోజువారీ కార్యకలాపాలు క్రమంగా చేసుకోగలుగుతున్నాడు. గతంలో తీవ్రమైన అలసట కారణంగా మంచానికే పరిమితమైన అతడు ఇప్పుడు తగిన దూరాలు నడవగలుగుతున్నాడు. సాధారణ జీవితంలోకి తిరిగి అడుగు పెడతాడు. అయితే, శస్త్రచికిత్స అనంతరం భాస్కర్‌ను నిశితంగా పరిశీలించాల్సి ఉంటుంది,కొత్త గుండెను శరీరం తిరస్కరించకుండా ఉండేందుకు మందులు వాడుతుండాలి. అతడి పరిస్థితిని మా బృందం నిరంతరం పరిశీలిస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా కామినేని ఆస్పత్రుల సీఓఓ డాక్టర్ గాయత్రి కామినేని మాట్లాడుతూ, "ఇప్పటివరకు కిడ్నీ, కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలకు పెట్టింది పేరైన కామినేని ఆస్పత్రిలో ఇప్పుడు విజయవంతంగా గుండె మార్పిడి శస్త్రచికిత్సలు కూడా చేయడం ఎంతో గర్వంగా, ఆనందంగా ఉంది. ఈ శస్త్రచికిత్స విజయం మా ఆస్పత్రి వైద్య సామర్థ్యాలను సగర్వంగా ప్రదర్శిస్తుంది. ఈ శస్త్రచికిత్సలో పాల్గొన్న కన్సల్టెంట్ కార్డియోథొరాసిక్ సర్జన్లు డాక్టర్ విశాల్ ఖాంటే, డాక్టర్ రాజేశ్ దేశ్‌ముక్, చీఫ్ కార్డియాక్ ఎనస్థెటిస్ట్ డాక్టర్ సురేష్‌కుమార్ ఎనంపల్లి, కన్సల్టెంట్ ఎనస్థెటిస్ట్ డాక్టర్ రవళి సాదే, సుశిక్షితులైన ఐసీయూ సిబ్బంది, నర్సింగ్ బృందం అందరూ ఇందులో చాలా కీలక పాత్రలు పోషించారని తెలిపారు. కామినేని ఆస్పత్రిలో అత్యంత నిపుణులైన వైద్యులు తనకు ఒక సరికొత్త జీవితాన్ని అందించారని భాస్కర్ ధన్యవాదాలు తెలిపారు. వాళ్ల నైపుణ్యం, నిబద్ధత లేకపోతే తాను ఈ కష్టం నుంచి కోలుకునేవాడిని కానన్నారు. వైద్యులు సూచించిన మందులు కచ్చితంగా వాడుతూ, ఎప్పటికప్పుడు వచ్చి చూపించుకుంటానని తెలిపారు.

# బాలల్లో ఉత్తమ సాహిత్య సృష్టికి ప్రోత్సాహం అందించాలి



## - సారస్వత పరిషత్తు సమ్మేళనంలో వక్తలు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :బాలల్లో పాఠ్యాంశాల అధ్యయనంతో పాటుగా ఉత్తమ సాహిత్య సృష్టికి ప్రోత్సాహం అందించడం తక్షణ కర్తవ్యం అని వక్తలు అన్నారు.తెలంగాణ సారస్వత పరిషత్తు డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రెండు రోజుల 'మాతృమూర్తి కోడూరు శాంతమ్మ స్మారక బాల సాహిత్య సమ్మేళనం' బుధవారం ప్రారంభమైంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అరచేతుల్లోకి అందడం వల్ల మంచి కన్నా దుష్పరిణామాలే ఎక్కువగా సంభవిస్తున్నాయని కూడా ఆందోళన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితిలో బాలల్ని,యువతను మాతృభాష ,సాహిత్యం, కళలు, సంస్కృతి, మానవీయ మూల్యాల వైపు మళ్లించడానికి సాహిత్యమే సోపానమవుతుందని అన్నారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శాంతా– వసంతా ట్రస్టు అధ్యక్షులు పద్మభూషణ్ డాక్టర్ కే ఐ వరప్రసాదరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని సమ్మేళనాన్ని ప్రారంభించారు. ప్రవాహంగా కళ్ళముందున్న మాధ్యమాల అంశాల నుంచి బాలల దృష్టి మానవ ధర్మాలు, సత్ప్రవర్తన, సంస్కృతి, సంప్రదాయాల పట్ల అభిమానం వైపు మళ్లించాలని, ఇటువంటి కార్యక్రమాలు కొనసాగించేందుకు తెలంగాణ సారస్వత పరిషత్తుకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ బాలలకు కథ,కవిత వంటి అంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసి రచనాభిరుచి వైపు ప్రోత్సాహం అందించామని, బాల సాహిత్య వికాసానికి ఇతోధికమైన కృషిని అందించే దృష్టితో రెండేళ్లుగా నిర్వహిస్తున్న బాల సాహిత్య సమ్మేళనాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటుగా ఈ రాష్ట్రాల వెలుపల నుంచి కూడా రచయితలు , ఉపాధ్యాయులు బాలసాహితీవేత్తలు పాల్గొంటున్నారని తెలిపారు.

విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి ప్రసంగిస్తూ ఉత్తమ సమాజ నిర్మాణానికి బాల సాహిత్య వికాసం ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు.

పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతో పన్యాసం చేస్తూ సుమారు 200 మంది తెలుగు ఉపాధ్యాయులు, బాలసాహితీవేత్తలు, రచయితలు, బాల సాహిత్య వికాసానికి కృషి చేస్తున్న సంస్థల ప్రతినిధులు సమ్మేళనంలో పాల్గొంటున్నారని తెలిపారు.ప్రముఖ బాలసాహితీ వేత్త గరిపెల్లి అశోక్ సమన్వయకర్తగా వ్యవహరించారు.రోజంతా జరిగిన సమ్మేళనంలో 'బడిలో తెలుగు భాష', 'బాల సాహిత్యం– పత్రికలు','బాలసాహిత్య ప్రమాణాలు'మొదలైన అంశాలపై సదస్సులు, చర్చాగోష్ఠులు జరిగాయి.పరిషత్తు ఈ సందర్భంగా బాలల కోసం ప్రచురించిన 'భాషా సాహిత్య వైభవం', 'ఆరోగ్యం -విజ్ఞానం',5 సంపుటాల పిల్లల కథలను అతిథులు ఆవిష్కరించారు.సమ్మేళనం రేపు కూడా కొనసాగుతుందని తెలిపారు.

# తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రికి వినతి పత్రం అందజేసిన పారామెడిక్ వైద్యుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అశోక్ ఉక్కుల



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ్మా నీ బుధవారం తెలంగాణ కమిటీ పారామెడిక్ వైద్యుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అశోక్ ఉక్కుల ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రధానంగా ఆర్ఎంపి, పిఎంపి ల పైన తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ అధికారుల ఆకస్మిక దాడులు నిలిపి వేయుట మరియు కమ్యూనిటీ పారామెడిక్ శిక్షణ పునఃరుద్ధరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు. మేము గత కొన్ని సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలలో వైద్యం చేస్తున్నాము. గత కాంగ్రెస్ ప్రభుత్వం దివంగత డా?రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ %+శీ.చీశీ%.1273 తేది. 06-10-2009 నాడు ఇచ్చి కమ్యూనిటీ పారామెడిక్ శిక్షణ, జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో వేయి గంటల శిక్షణ మాకు ఇచ్చినారు. బి.ఆర్.ఎస్. ప్రభుత్వం (టి.ఆర్.ఎస్) వచ్చిన తరువాత ఆ %+శీ% ను ప్రక్కన పెట్టి ట్రైనింగ్ నిలిపివేసి కొత్తగా జి.ఓ. నెం. 428, తేది 29-06-2016 ను ఇచ్చి ట్రైనింగ్ చేయమని అంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మా సంఘం తీర్మానం మేరకు శిక్షణ తీసుకోలేదు. ఆ యొక్క జి.ఓ. లో కొన్ని మార్పులు చేయమని గత ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తూనే ఉన్నా పట్టించుకోక కాలయాపన చేసినారు. గత ప్రభుత్వం మా సమస్యలను పట్టించుకోక, మాకు శిక్షణ ఇవ్వలేదు. సర్టిఫికెట్స్ కూడా ఇవ్వలేదు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆర్ యం పి , పిఎంపి ల సమస్యలను తీరుస్తామని మ్యానిఫెస్టోలో పొందుపరచడం చూసి చాలా సంతోషంతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి సపోర్టు చేసి పార్టీ గెలుపులో పాలు పంచుకున్నామన్నారు. మా యందు దయతలిచి మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇట్టి విషయంలో పునరాలోచించి, మాకు శిక్షణ ఇచ్చి, మా పరిధిలో మేము వైద్యం చేసుకొనుటకు అనుమతి ఇవ్వగలరని కోరారు.

# గ్లోబల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లో మహీంద్రా యూనివర్శిటీ విద్యార్థులు అదుర్స్



హైదరాబాద్, మేజర్ న్యూస్: వినూత్న వ్యాపార భావనలే లక్ష్యంగా అమెరికాలోని మసాచుసెట్స్‌కు చెందిన బాబ్సన్ కాలేజ్ నిర్వహించిన వార్షిక పోటీలలో మహీంద్రా యూనివర్శిటీ విద్యార్థులు అదుర్స్ అనిపించారు. ఈ పోటీలలో ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. 'ది బాబ్సన్ కోలాబరేటివ్ గ్లోబల్ స్టూడెంట్ ఛాలెంజ్ 2024'లో 20 దేశాలలోని 25 పాఠశాలల నుంచి 2,414 మంది విద్యార్థులు పాల్గొన్నారు.'హార్వెస్టెడ్ రోబోటిక్స్' అనేది అధునాతన లేజర్లు, రోబోటిక్స్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా రైతులకు రసాయన రహిత కలుపు నిర్వహణ పరిష్కారాన్ని అందించడం ద్వారా వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఈ బృందం రెండో స్థానాన్ని సంపాదించింది. ఈ బృందంలో రాహుల్ ఆరెపాక, ప్రణవ్ మొగ్గీ, సాయి ఫణి, సంజయ్ ప్రమోద్, అతిన్ సకీర్‌లు ఉన్నారు.'ఈ సందర్భంగా మహీంద్రా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మేడూరి మాట్లాడుతూ ఈ అవార్డులు మా విద్యార్థుల ప్రతిభ, అంకితభావం, వినూత్న ఆలోచనలకు నిదర్శనమన్నారు. మహీంద్రా విశ్వవిద్యాలయంలో సృజనాత్మకత, సమస్య పరిష్కారాన్ని ప్రోత్సహించే వ్యవస్థాపక వాతావరణాన్ని పెంపొందించడానికి అంకితభావంతో ఉన్నామన్నారు. ప్రపంచ వేదికపై మా విద్యార్థులు సాధించిన ఈ విజయం విద్యలో శ్రేష్టత, ఆవిష్కరణల పట్ల మా తిరుగులేని నిబద్ధతను తెలియజేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మహీంద్రా యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్ (సీఈఐ) ప్రొఫెసర్, హెడ్ డాక్టర్ రాజ్‌కుమార్ ఫటాటే మాట్లాడుతూ ఈ ఛాలెంజ్‌లో మా విద్యార్థులు రాణించడం, మా విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. సీఈఐ మార్గదర్శకత్వం ఈ యువ ఆవిష్కర్తలను విజయపథంలో నడిపించడంలో కీలకపాత్ర పోషించిందన్నారు.

# క్రీడల్లో రాణించే విద్యార్థులకు ప్రభుత్వ ప్రోత్సాహం

### మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేఎల్ఆర్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 29): క్రీడల్లో రాణించే విద్యార్థులకు రాష్ట్రం ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు .కందుకూరు మండలం సాయిరెడ్డిగూడ గ్రామానికి చెందిన ఊటు ప్రేమ్ కుమార్ ఈ నెల 22 వ తేదిన మహరాష్ట్రలో నిర్వహించిన జాతీయ స్థాయిలో చిల్డ్రన్ క్యాడెట్ నేషనల్ లేవెల్ కిక్ బాక్సింగ్ 2024 పోటీలు అండర్-15 క్యాటగిరిలో ఊటు ప్రేమ్‌కుమార్, వరికుప్పల అభివర్షిత్ మెడల్స్ సాధించారు. ఈసందర్భంగా బుధవారం జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో కేఎల్ఆర్‌ను కలిసారు. క్రీడాకారులను తీర్చి దిద్దిన కోచ్ మల్లేష్, క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనభరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. భవిషత్‌లోఉత్తమ క్రీడాకారులుగా ఎదిగి తల్లిదండ్రులకు, గ్రామానికి, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకరావాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సబావత్ కృష్ణా నాయక్, మాజీ ఎంపీటీసీ సరొకొండ పాండు, గ్రామ అధ్యక్షుడు గాదే కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జూన్ 1 నుండి అభయాంజనేయ ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

### ★రెండు రోజులపాటు నిర్వహించే ఉత్సవాలకు హాజరుకావాలని ఎమ్మెల్యే కసిరెడ్డికి గ్రామస్థుల వినతి

మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 29): మాడ్గుల మండలం అందుగుల గ్రామంలో జూన్ 1, 2 తేదిలలో నాభిశిల బొడ్రాయి ఉత్సవ, అభయాంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు గ్రామ తాజా మాజీ సర్పంచ్ అందుగుల జయలక్ష్మిరాజు, సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్‌లు తెలిపారు. రెండు రోజులపాటు నిర్వహించే ఉత్సవాలకు ముఖ్య అతిధిగా హాజరుకావాలని బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని శ్రీనివాస్‌రెడ్డి, గౌడ సంఘం మండల అధ్యక్షులు గౌని నర్సింహ్మాగౌడ్‌లతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆహ్వానించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్, సింగిల్‌విండో డైరెక్టర్‌లు మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తమ గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయ పునఃనిర్మాణం, బొడ్రాయి, నాభిశిల ఉత్సవాలు నిర్వహించి యేడాది పూర్తయిన సందర్భంగా గ్రామస్థులు ప్రథమ వార్షికోత్సవ వేడుకలను జరుపుకోనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేను ఆహ్వానించినవారిలో అందుగుల ఎంపిటిసి నేనావత్ భారతి గోపినాయక్, తాజా మాజీ వార్డుసభ్యులు రడంపల్లి రమేష్, గ్రామ నాయకులు



అందుగుల వెంకటయ్య ప్రజాపతి, దామర్ల వెంకటయ్య, అందుగుల శ్రీరాములు, మల్లేష్, తదితరులు ఉన్నట్లు తాజా మాజీ సర్పంచ్ జయలక్ష్మిరాజు, సింగిల్‌విండో డైరెక్టర్ జగన్‌గౌడ్‌లు తెలిపారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 29): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో నాలుగు కోట్ల రూపాయల నిధులతో ఖర్చు చేసి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే అట్టి పనులను బుధవారం రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబిత ఇంద్రారెడ్డి సదర్ కాంట్రాక్టర్ కు ఫోన్ చేసి త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. అనంతరం సబితా రెడ్డి మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి కలుగుకుంట్ల చంద్రశేఖర రావు చొరవతో నియోజకవర్గంలో మొత్తం నాలుగు ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు మంజూరు కాగా అందులో రెండు మాత్రమే నిర్మాణ దశలో ఉన్నాయని ఒకటి బడంగ్పేట్ ది రెండవది తుక్కుగూడ ఒక్కొక్క ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కు నాలుగు కోట్ల రూపాయల నిధులు చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి మార్కెట్లను త్వరితగతిగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రామ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ సూర్ణ గంటి అర్జున్, కార్పొరేటర్లు పెద్దబావి శోభ ఆనంద్ రెడ్డి, భీమిడి స్వప్న జంగారెడ్డి, కోఆప్షన్ సభ్యులు నాయకులు పి. సంతోష్ కుమార్, తుక్కుగూడ మున్సిపాలిటీ భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ యోగా శిక్షణ వైపు యువతను మళ్లించాలి

### ★బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నరసింహారెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్( మే 29):వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులలో ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెరగడానికి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించడానికి యోగా వైపు విద్యార్థులను మళ్లించాలని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. కర్మన్ఘాట్ లో ఉన్న లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్లో జూన్ 1వ తేదీ నుండి పదో తేదీ వరకు గురు నిలయం ఆధ్వర్యంలో ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు యోగాలో శిక్షణ అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా అందుకు సంబంధించిన బ్రోచర్లను కార్పొరేషన్ మేయర్ పారిజాతా రెడ్డి విడుదల చేశారు. యోగ ద్వారా మానసిక ప్రశాంతత సిద్ధించడమే కాకుండా శరీరం బలంగా దృఢంగా తయారు అవుతుందని అన్నారు. పది సంవత్సరాల క్రితం తాను నేర్చుకుని యోగా



స్వాధీన ద్వారా ప్రయోజనం పొందానని ఆమె తెలిపారు. ఈ వేసవి సెలవుల్లో చిన్నారులు ఈ శిక్షణలో పాల్గొనడం ద్వారా వారిలో మానసిక వికాసం పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ గురూజీ మాట్లాడుతూ... ధ్యానం ప్రాణాయ మానాలు సూర్య నమస్కారాలు విద్యార్థులకు నేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణలో పాల్గొనదలచిన వారు9603256572 నెంబర్ లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ స్వధర్మయోగి శ్రీ ఇస్మాయిల్ గురూజీ, భూతపులి భాగ్యరాజు, దుగ్యాలను నరేందర్ రావు గురూజీ, గట్టు బాలకృష్ణ,గిరి, శ్రీనివాసు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల చెయ్యి రంజిత్‌రెడ్డిదే

### -ఓబీసీసెల్ మండల అధ్యక్షుడు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్



చేవెళ్ల,మేజర్‌న్యూస్(మే 29) :చేవెళ్ల ఎంపీగా రంజిత్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని, చేవెళ్ల చెయ్యి రంజిత్‌రెడ్డిదే అని కాంగ్రెస్ పార్టీ మండల ఓబీసీసెల్ అధ్యక్షుడు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ....ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నా దృఢ సంకల్పం రంజిత్‌రెడ్డి ఉన్నారని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్దే నినాదంగా ఐదేళ్ల ఎంపీగా సేవలు అందించారన్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఎంతో బలంగా ఉందని, రంజిత్‌రెడ్డికి ఏ పార్టీల నుంచి పోటీ లేదని, మరోసారి లక్షకు పైగా మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అభివృద్దిని ప్రోత్సహిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6గ్యారంటిల పథకాల్లో నాలుగు పథకాలు అమలు చేశారని, గ్యారంటి పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని, మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి సత్తా చాటుతుందన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళల సంక్షేమ కోసం పెద్దపీట వేసిందన్నారు. ఉచితంగా మహిళలకు బస్సు ప్రయాణం ప్రారంభించడంతో పెద్ద ఎత్తున్న ఆనందపడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి స్పష్టంగా కనబడుతుందన్నారు. రంజిత్‌రెడ్డికి ఈ ప్రాంత ప్రజలు ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఈనెల 4న రంజిత్‌రెడ్డి గెలుపుతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సంబరాలు చేసుకుంటారన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం : ఏఈ రమేష్ గౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 29): రాచులూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని 33 కేవీ, ఎలిమినేడు 33 కేవీ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించే పనుల కారణంగా గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ రమేష్ గౌడ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. లేమూర్,గూడూరు, రాచులూరు, గుమ్మడవె ల్లి సబ్‌స్టేషన్‌ల పరిధిలోని రైతులు, వర్తక, వాణిజ్యదారులు, వినియోగదారులకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదాన్నరు. వినియోగదారులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.

## రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలి

### - గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం మండలాధ్యక్షులు కమలేష్ యాదవ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 29): రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణి పథకాన్ని కొనసాగించి గొల్ల కురుమలను ఆదు కోవాలని గొర్రెలు, మేకల పెంప కందారుల సంఘం మాడ్గుల మండల అధ్యక్షులు కమలేష్ యాదవ్ కోరారు. గత ప్రభుత్వ హాయంలో మాడ్గుల మండలంలో గొల్ల కురుమలు సొసైటీలు ఏర్పాటు చేసి దాదాపు 2153 మంది సభ్యులుగా ఉన్నారని తెలిపారు. లిస్ట్ - ఏ లో 1081 అర్హులు కాగా 773 మంది గొర్రెల పంపిణీ పథకం ద్వారా లబ్ధి పొందారని, అదే విధంగా లిస్ట్- బి లో 1072 అర్హులు కాగా బ్రాహ్మణపల్లి గ్రామానికి 51, నర్సంపల్లి గ్రామానికి 15 మొత్తం 66 యూనిట్లు లిస్ట్ బిలో ఇచినట్లు ఆయన వివరించారు. ఈ మేరకు బుధవారం కమలేష్‌యాదవ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ నాగిళ్ల 156 మంది, ఆర్కపల్లి 66 మంది డిడి లు కట్టినప్పటికి నేటికి గొర్రెల పంపిణీ కాలేదని తెలిపారు. గొల్లకురుమలు ప్రభుత్వానికి చెల్లించిన డీడీలను గొర్లకాపరులకు వాపస్ చేస్తున్నట్లు వదంతులు వెలువడుతున్నాయని, ఇట్టి విషయంలో ప్రభుత్వం స్పష్టతనివ్వాలని కమలేష్‌యాదవ్ కోరారు.

## కబ్జాకు గురైన భూదాన భూములను స్వాధీనం చేసుకోవాలి

### - ఆర్ శంకర్ నాయక్ డిమాండ్



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్(29) :అన్యాక్రాంతమైన భూదాన భూములను స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర సర్వోదయ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ శంకర్ నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బుధవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామంలో జనార్ష రియల్ ఎస్టేట్ సంస్థ సర్వేనెంబర్ 392 నుండి 404 వరకు గల సర్వే నెంబర్ లోని సుమారు 200 ఎకరాలు అక్రమంగా కబ్జాకు గురైనట్లు తెలిపారు. అలాగే బొంగులూరు రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 14 లో ఐదు ఎకరాలు భూదాన భూమి అక్రమంగా కబ్జాకు గురైనట్లు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే కబ్జాకు గురైన భూములపై సమగ్ర విచారణ జరిపి స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# జలమండలి ఉద్యోగి కుమారుడకి ఇంటర్నేషనల్ కరాటేలో గోల్డ్ మెడల్

## శశాంకును సన్మానించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎండి సుదర్శన్ రెడ్డి ఆకాంక్షించారు




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలి ఉద్యోగి కుమారుడు అంతర్జాతీయ కరాటే పోటీలో గోల్డ్ మెడల్ సాధించాడు. డివిజన్ - 8 లో టీజీ-2 గా పనిచేస్తున్న పురాన్ సింగ్ కుమారుడు శంశాక్ సింగ్.. మలేషియాలో జరిగిన అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ -2024 పోటీల్లో విజేతగా నిలిచి బంగారు పతకం సాధించాడు. శశాంక్ ను జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ కరాటే పోటీల్లో 27 దేశాల నుంచి పిల్లలు పోటీ పడగా.. మన దేశం తరఫున శశాంక్ గోల్డ్ మెడల్ సాధించాడు. దీనికంటే ముందు డిసెంబరులో గోవాలో జరిగిన ఆల్ ఇండియా పోటీల్లోనూ పసిడి గెలుచుకున్నాడు. శశాంక్ ప్రస్తుతం సంగారెడ్డిలోని లిటిల్ బర్డ్స్ స్కూల్ లో చదువుతున్నాడు. మూడేళ్ల నుంచి బాల్ పతి నటరాజన్ ఆధ్వర్యంలో కరాటేలో శిక్షణ పొందుతున్నాడు. శశాంక్ సింగ్ కు ఇప్పుడు ఎనిమిదేళ్లు అని.. అయిదేళ్ల నుంచి శిక్షణ ఇస్తున్నట్లు తండ్రి పురాన్ సింగ్ తెలిపారు.

# నాలా మరమ్మతులు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధినగర్ డివిజన్ పరిధిలో రానున్న వర్షాకాలం దృూఎష్ట్యా,పలు చోట్ల వరద నీరు నిలిచిపోయే సమస్య నివారణ కొరకు ప్రత్యేక చర్యలు చేపట్టారు గాంధినగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ జీహెచ్ఎంసీ సిబ్బందికి డిసిల్టింగ్ (కచ్చా నలా) మరమత్తు పనులు ముమ్మరం చేసేందుకు ఆదేశించారు.

# దాతల సహకారంతో వైద్య విద్యార్థినికి సహాయం

కొంపల్లి మేజర్ న్యూస్ : హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం వైద్య విద్యార్థినికి దాతలు సహకారాలతో ఆర్థిక సహాయం అందించినట్లు ట్రస్టు అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఘనపూర్ మండలం కేంద్రానికి చెందిన ఆరుమూళ్ల ఎల్లయ్య స్వామి కుమార్తె ఆరుమూళ్ల అరుణ జ్యోతి తండ్రి కౌలు రైతు కుమార్తెను డాక్టర్ చదివించడానికి ఆర్థిక స్థోమత లేక ఎంతో ఇబ్బంది పడుతున్నారు. పటాన్ చేరు, ఇస్లాంపూర్ లో ఉంటూ మహేశ్వర ప్రవేటు మెడికల్ కాలేజ్ లో ఎంబిబిఎస్ మూడవ సంవత్సరం చదువుతోంది. బుధవారం అరుణ జ్యోతికి దాత విద్యుత్ శాఖ అధికారి ఏడిఈ ఈ.అమృాఎత పుట్టిన రోజు సందర్భంగా రూ.10,000 చెక్కు రూపంలో ఆమె చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. అరుణ జ్యోతికీ గత మూడు సంవత్సరాల నుంచి అమృాఎత పదివేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు. ఈ సందర్భంగా అరుణ జ్యోతి కుటుంబ సభ్యులు అరుణ జ్యోతి కి చేయూత అందిస్తున్న అమృాఎతకు ప్రత్యేక



కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ శివాని, గురువయ్య, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి విద్యార్థులకు వసతి గృహాలు ఏర్పాటు చేయాలి : సాగబోయిన పాపారావు



కాప్రా, మేజర్ న్యూస్.. ఆదివాసి బాలికల హాస్టల్లో మౌలిక సదుపాయాలు నూతన భవన నిర్మాణం, హైదరాబాదులో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఆదివాసి నిరుద్యోగ యువతకి వసతి, స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సాగబోయిన పాపారావు కోరారు. ఈ సందర్భంగా ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. . . ఈ విషయం పట్ల అధికారం త్వరితగతిన నిర్ణయం తీసుకొని రానున్న విద్యా సంవత్సరంలోపు ఆదివాసి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారానికి కృాఎషి చేయాలని ఆదివాసీ విద్యార్థి సంఘం అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరేం అరుణ్ కుమార్, అధికార ప్రతినిధిమల్లెల వెంకట్, సహాయ కార్యదర్శి బొచ్చు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికుల కృషి వర్ణించలేనిది

- ఆర్టీసీ కార్మికులనునమ్మించి నట్టేట ముంచిన గత ప్రభుత్వం
- జూన్ 2న అపాయింట్‌మెంట్ డే ప్రకటించాలి
- ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం దిశగా నూతన ప్రభుత్వం అడుగులు
- సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికుల ఆశలు చిగురించేనా?
- టీజీఎస్ ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూయు, ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో రోడ్ రవాణా సంస్థ కార్మికుల కృాఎషి వర్ణించలేనిదని టీజీఎస్ ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ యు ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి అన్నారు. మన రాష్ట్రం మన పాలకులు ఉంటే అంతా మంచి జరుగుతుందని ఆశించిన ఆర్టీసీ కార్మికుల కుటుంబాలకు గత ప్రభుత్వంలో చేదు అనుభవం ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులను నమ్మించి నట్టేట ముంచిన ఘనత మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు కే దక్కుతుందని కితాభిచారు.మనం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నియంత, అప్రజాస్వామ్య పాలనలో ఆర్టీసిలో ప్రశ్నించే హక్కు లేదు, రాజ్యాంగం కల్పించిన ట్రేడ్ యూనియన్ హక్కు లేకుండ చేసాడు. 57000 వేల మంది కార్మికు లను 42000 వేలకు తగ్గించారు. 10450 బస్సుల ను 8800 బస్సులకు తగ్గించారు. డిపోలను మూసి వేసారు.ఆర్టీసి అను బంధ యూనిట్లు టైర్ రిటడింగ్ షాప్ వరంగల్ మరియు ప్రింటింగ్ ప్రెస్ మియా పూర్ లను మూసివే శారు. 1 ఏప్రిల్ 17 నుండి రావలసిన వేతన సవరణ మరియు 1 ఏప్రిల్ 21 నుండి రావలసిన రెండు పే స్కేల్స్ చేయలేదు. 9 డిఏల అరియర్స్ ఊసే లేదు. కోర్టు ఆదేశాలు ఇచ్చిన సిసిఎస్ కు చెల్లించ వలసిన డబ్బులు చెల్లించలేదు .కోర్టు ఆదేశాలు ఇచ్చిన ఆర్టీసిలో ట్రేడ్ యూనియన్ ఎన్నికలు జరుపలేదు. 15 వేల మంది రిటైర్ అయిన ఒక్క నియామకం చేయకుండ ఉన్న కార్మికుల పైన విపరీతమైన పనిభారాలను పెంచారు.రిటైర్ అయిన వారికి సెటిల్ మెంట్ డబ్బులు ఇవ్వలేదు,కారుణ్య నియామకాలపై రెగ్యులర్ ప్రాతిపాదికన ఇచ్చే ఉద్యోగాలను కన్సా లిడేట్ పే మెంట్ పైన ఇచ్చారు. ఎన్నికల ముందు పై సమస్యల నుండి కార్మికుల దృష్టి మళ్లించడానికి విలీన ప్రక్రియ తెరపైకి తెచ్చి ఎన్నికలో లబ్ధి పొందాలని చూ శారు. అపాయింటెడ్ డే ప్రకటించడానికి 15 సెప్టెంబర్ 2023 నుండి 9 అక్టోబర్ 2023 వరకు సమయం ఉన్నప్పటికి కోడ్ వస్తుందని తెలిసిన్నప్పటికి కావాలని అపాయింటెడ్ డే ప్రకటించకపోవడం మాజీ ముఖ్యమంత్రి దుష్ట రాజకీయానికి నిదర్శనం అన్నారు.

**నూతన ప్రభుత్వం లో సమస్యల పరిష్కారం....**గత ప్రభుత్వం ఇవ్వకుండ పెండింగ్ లో పెట్టిన 1 ఏప్రిల్ 2017 పే స్కేల్ ను కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చిన 4 నెలల సమయంలోనే 1 ఏప్రియల్2017 వేతన సవరణ చేయడం జరిగిందనీ గుర్తు చేశారు.ఈ నెల కొత్త జీతాలు ఇవ్వడం జరిగింది. సిసిఎస్ సమస్యను కూడ పరిష్కారం చేయడం జరిగింది. గత పాలనలో 3 సంవత్సరాలైన రాని సి సి ఎస్ లోన్స్ సీఎం రేవంత్ రెడ్డి పాలనలో 3 రోజులకే వస్తున్నవనీ తెలిపారు. 2013 వేతన సవరణ అరియర్స్ బాండ్ల డబ్బులను మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 10 సంవత్సరాల నుండి ఇవ్వలేదనీ, నూతన ప్రభుత్వం చెల్లించడం జరిగింది.కానీ ఆర్టీసి యాజమాన్యం డ్రైవర్లకు మాత్రమే చెల్లించి మిగతా వారికి చెల్లించలేదు కాబట్టి వెంటనే మిగతా వారికి బాండ్ల డబ్బులు చెల్లించాలి రాజిరెడ్డి కోరారు.

**నూతన ప్రభుత్వ ముందు ఆర్టీసి కార్మికుల సమస్యలు...** ఆర్టీసి కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ అపాయింటెడ్ డే ప్రకటించాలి. 02 జూన్ 2024 నాడు జరుగుతున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అపాయింటెడ్ డే ప్రకటించాలని సమస్త ఆర్టీసి కార్మికులు కోరుతు న్నారు. విధివిధానాలు రూపొందించే కమిటీలో యూనియన్లకు ప్రాతి నిధ్యం కల్పించి త్వరితగతిన విధివిదానాలను తయారుచేయాలి. 1 ఏప్రియల్ 2021 నుండి రావలసిన వేతన సవరణ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఇచ్చి మాస్టర్ స్కేల్ ఆర్టీసి కార్మికులకు కూడ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కె.రాజిరెడ్డి తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన జెఏసి చైర్మన్ గా మరియు టి జి ఎస్ ఆర్ టి సి ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కమిటీ తరఫున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరుతున్నాము.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు

సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072